జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం 30 అక్టోబర్ 2026
పేజీలు : 8

నగర అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

9

వెలుగుమట్ల కాలనీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

నవంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలి

రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, సహకార, చేనేత,జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
వెలుగుమట్ల కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆకస్మికంగా పరిశీలించిన మంత్రి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

వెలుగుమట్ల కాలనీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పాటు కాలనీలో చేపడుతున్న అన్ని మౌళిక వసతుల పనులను నవంబర్ నెలాఖరు లోగా యుద్ధపతిపాదన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్,సహకార,చేనేత,జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం వెలుగుమట్ల కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి మంత్రి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వెలుగుమట్ల కాలనీలో నిర్మాణాలు మౌళిక వసతులతో సహా పూర్తి కావాలన్నారు. ప్రతి ఇంటి నిర్మాణ స్థితిగతులు, ప్రస్తుతం జరుగుతున్న పనులు,పూర్తికావాల్సిన పనులు, పనుల పురోగతి వివరాలను అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అధికారులు ప్రతి రోజూ పనులను,ఇళ్ల నిర్మాణాల పురోగతిని పర్యవేక్షిం చాలన్నారు. నిర్మాణాల్లో ఎటువంటి సమస్య వచ్చిన అధికారులు సమన్వయంతో పరిష్కరించాలన్నారు. ఇళ్ల నిర్మాణంతోపాటు బస్తీ దవాఖానా, పాఠశాలల నిర్మాణాలు, రహదారులు, డ్రైనేజీలు తదితర మౌళిక వసతుల పనులను పూర్తి చేయాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్,ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చేతికొచ్చిన పంట నేలపాలు.

కూసుమంచిలో 300 ఎకరాల్లో వరి ధ్వంసం

పాలేరు ఆర్.సీ అక్టోబర్29 ప్రజా జ్యోతి

తుఫాన్ ప్రభావంతో కూసుమంచి మండలంలో వరి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంట చేతికొచ్చే సమయంలో నేలకొరగడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. మండల వ్యాప్తంగా సుమారు 300 ఎకరాల్లో వరి పంట నేలకొరిగినట్లు ప్రాథమిక సమాచారం. నేడో రేపో కోత చేపట్టాలని అనుకుండగానే పంట నేలవాలడంతో రైతులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. గట్టుసింగారం గ్రామానికి చెందిన నెల్లూరి వీరభద్రం అనే రైతుకు చెందిన ఆరు ఎకరాల వరి పంట కోతకు సిద్ధంగా ఉండగా, తుఫాన్ ప్రభావంతో నేలకొరిగింది. అదే గ్రామానికి చెందిన లోడిగ రవికి చెందిన మూడు ఎకరాల వరి పంట, - మిగతా8లో

ఆరోగ్యశ్రీ జాబితాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులను

పీఎం రాహత్ పథకంలో నమోదు చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

వచ్చే సోమవారం నాటికి అన్ని ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలి

రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర వైద్య సేవలు అందించాలి

ప్రమాద ప్రాంతాలు, ఆసుపత్రులను జియో ట్యాగింగ్ చేసి మ్యాపింగ్ చేయాలి

3

ముదిగొండ మట్టికి గర్వకారణం

మహిళా రైతు కొమ్మూరి స్వాతికి కిసాన్ మహారాజ్ పురస్కారం

ముదిగొండ అక్టోబర్ 29(ప్రజా జ్యోతి) ముదిగొండకు చెందిన మహిళా రైతు కొమ్మూరి స్వాతి వ్యవసాయ రంగంలో అందిస్తున్న విశేష సేవలకు గుర్తింపు లభించింది. గురువారం హైదరాబాద్ మాదాపూర్‌లోని హైటెక్స్ సిటీ శిల్పకళా వేదికలో వైస్ టీవీ మరియు మై విలేజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తన భర్త కొమ్మూరి రమేష్‌తో కలిసి ప్రతిష్ఠాత్మక కిసాన్ మహారాజ్ పురస్కారం అందుకుంది. ప్రముఖ అంతర్జాతీయ స్వతంత్ర వ్యవసాయ శాస్త్రవేత్త, పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ చింతల వెంకటరెడ్డి చేతుల మీదుగా కిసాన్ మహారాజ్ అవార్డుతోపాటు 5 వేల రూపాయల నగదు పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ ఎంపీలు విజయసాయి రెడ్డి, రంజిత్‌రెడ్డి, ప్రఖ్యాత రైతు శాస్త్రవేత్త చింతల వెంకటరెడ్డి, తెలంగాణ కమ్మ సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ బండి రమేష్ తదితరులు హాజరయ్యారు. ముఖ్యంగా సహజ వ్యవసాయంలో తనదైన ముద్ర వేస్తూ నేలతల్లిని కాపాడుతూ ప్రకృతితో మమేకమై సేద్యం సాగిస్తున్న స్వాతి ప్రస్థానం ఎందరో మహిళా రైతులకు స్ఫూర్తిదాయకం. రైతు చెమట చుక్కే ప్రపంచానికి అన్నం పెట్టే అమృతధార. రైతు పండించే ప్రతి గింజలో శ్రమ ఉంది... త్యాగం ఉంది... కోట్లాది ప్రజల ఆకలి తీర్చే

మహోన్నత సేవ ఉంది. అందుకే ప్రపంచానికి ఆహారమందించే రైతులే నిజమైన మహారాజులు. ముదిగొండ కీర్తిని మరింత ఇనుమడింపజేస్తూ మహిళా రైతుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్న కొమ్మూరి స్వాతికి ఈ పురస్కారం మరిన్ని విజయాలకు నాంది కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం. భాగ్యనగరం వేదికగా కిసాన్ మహారాజ్ ఉత్తమ రైతు మహిళా పురస్కారం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని స్వాతి సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా తన వంతు వ్యవసాయ రంగంలో యువతకు శిక్షణ, తర్ఫీదు వంటి అంశాల్లో కృషి చేస్తానని ఆమె భరోసా ఇచ్చారు.

ఇంటర్ విద్యార్థులకు కూడ కోడీగుడ్లు అందజేత

మారిన సిలబస్ అర్ధమయ్యే రీతిలో బోధించాలి.

నవంబర్ 27 నుంచి జిల్లాలో క్రీడలు ప్రారంభం.

జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి కె.రవిబాబు.

నేలకొండపల్లి, అక్టోబర్ 29 ప్రజాజ్యోతి: ఇంటర్ విద్యార్థులకు వారానికి మూడు కోడిగుడ్ల చోప్పున అందించనున్నట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి కె.రవిబాబు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీని గురువారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. నూతన సిలబస్ బోధన ను తరగతి గదులకు వెళ్లి పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడారు... ఇంటర్ ప్రథమ సంవత్సరం లో మారిన సిలబస్ ను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని సూచించారు. విద్యార్థులకు శక్తిని అందించేందుకు జిల్లాలోని 21 ఇంటర్ కాలేజీలలో వారంలో మూడు గుడ్లు ను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల హాజరు శాతం ను మరింత పెంచాలని సూచించారు. నవంబర్ 27 నుంచి డిసెంబర్ 5 వరకు జిల్లాలోని మండల స్థాయిలో క్రీడలు నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

వంట గది ఇలానే ఉంటుందా...?

మండలం లోని కోరట్లగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ను ఆకస్మికంగా సందర్శించారు. మధ్యాహ్నం భోజనం ను పరిశీలించారు. మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ మారటంతో అసంతృప్తిని వ్యక్తం చేశారు. చేశారు. విద్యార్థులు యూనిఫామ్ లేకుండా కనిపించటంతో ఉపాధ్యాయులను ప్రశ్నించారు. అయితే యూనిఫామ్ ఒక జత మాత్రమే ఇచ్చారని చెప్పారు. అగ్రహాం తో ఐకేపీ ఏపీయం ను ఫోన్ చేసి ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే పంపించాలని ఆదేశించారు. ఇటీవల కూలిన పాఠశాల ప్రహరీ గోడ కు నిధులు మంజూరు చేయించి వెంటనే నిర్మాణం చేపట్టాలని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు స్పెషల్ ఆఫీసర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యం.యర్రయ్య, మండల విద్యాశాభాధికారి చలపతిరావు, సర్పంచ్, కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు “పాల్గొన్నారు.

ఇంటర్ సర్కిల్ సాంస్కృతిక పోటీల్లో ఖమ్మం సర్కిల్‌కు బహుమతులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి తెలంగాణ విద్యుత్ సంస్థల ఆధ్వర్యంలో 2026--27 సంవత్సరానికి సంబంధించి ఈ నెల 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు యాదగిరిగుట్టలో నిర్వహించిన ఇంటర్ సర్కిల్ సాంస్కృతిక పోటీల్లో ఖమ్మం సర్కిల్ ఉద్యోగులు విశేష ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు.ఈ పోటీల్లో పురుషుల జానపద గీతాల విభాగంలో ఖమ్మం సర్కిల్‌కు చెందిన శ్రీ ఎ. శేఖర్ బాబు ప్రథమ బహుమతి సాధించగా, వాయిద్య సంగీత విభాగంలో శ్రీ వి. ఫణికుమార్ రన్నరప్ బహుమతిని కైవసం చేసుకున్నారు. తమ కళా నైపుణ్యంతో పోటీల్లో ప్రతిభ చాటిన వీరు ఖమ్మం సర్కిల్‌కు గుర్తింపు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) శ్రీ ఎ. సురేందర్ గారు, ఖమ్మం ఆపరేషన్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి గారు విజేతలను అభినందించారు.ఉద్యోగుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి సాంస్కృతిక పోటీలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొంటూ,భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఖమ్మం సర్కిల్ ఉద్యోగులు సాంస్కృతిక రంగంలో సాధించిన ఈ విజయాల పట్ల సర్కిల్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

సోలార్ పవర్ ప్లాంట్ కు 6.10 ఎకరాలు అప్పగింత.

నేలకొండపల్లి, అక్టోబర్ 29 ప్రజా జ్యోతి మండలం లోని రాజేశ్వరపురం లో నూతనంగా ఏర్పాటు చేయనున్న “సోలార్ పవర్ ప్లాంట్ కు అవసరమైన స్థలం ను గురువారం అప్పగించారు. విద్యుత్ సమస్యలను అధిగమించేందుకు ఎన్పీడీసీఎల్ సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా రాజేశ్వరపురం లో సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేయనున్నారు. అందుకు అవసరమైన 6.10 ఎకరాల ప్రభుత్వ స్థలం కు సంబంధించిన పత్రాలను గురువారం విద్యుత్ శాఖ ఏఈ నారాయణరావు కు సర్పంచ్ దండా రంగయ్య అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రంగయ్య మాట్లాడారు...సబ్స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సమస్యలు తీరేందుకు సోలార్ పవర్ ప్లాంట్ చాలా సంతోషం అన్నారు. పనులు శరవేగంగా పూర్తి విద్యుత్ సేవలు వినియోగం లోకి తీసుకరావాలని సూచించారు. అదే విధంగా గ్రామాలలో సోలార్ వెలుగుల వలన కలిగే ప్రయోజనాల గురించి అవరాహన కల్పించాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ పాలన అధికారి దామళ్ల జానకి రామయ్య, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ రాకతో... నేలవాలిన వరి ని నిలబెడుతున్న కూలీలు.

నేలకొండపల్లి, అక్టోబర్ 29 ప్రజా జ్యోతి : అర్నబ్ తుఫాన్ తో రైతులకు మరింత భారం పడుతుంది. ఈదురు గాలులకు వరి నేలవాలింది. చేతికి వచ్చిన పంట నేలవాలటంతో వరి కంకి మొక్క వచ్చే అవకాశం ఉందని..రైతులు వరి కంకులను నిలబెట్టేందుకు ప్రత్యేకంగా కూలీలతో చేయిస్తున్నారు. మండలం లోని రాజేశ్వరపురం లో వీరెల్లి నాగరాజు అనే రైతు కు చెందిన రెండు ఎకరాలు, దమ్మాలపాటి వీరేష్ కు చెందిన 2 ఎకరాలు, పోలంపల్లి ఉపేందర్ కు చెందిన 1. దండా రంగయ్య కు చెందిన 1 ఎకరం, పుసులూరి వాసు కు చెందిన 2 ఎకరాలు వరి నేలమట్టం' కావటంతో వాటిని నిలబెట్టేందుకు కూలీలను ఏర్పాటు చేశారు. కూలీలకు రూ.350 చొప్పున కూలీతో దాదాపు 6 నుంచి 10 మంది కూలీలను ఏర్పాటు 'చేశారు. పంట చేతికొచ్చే సమయంలో వరి పంట నేలకు పడిపోవటంతో కోతకు ఇబ్బందిగా మారుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులకు ఇది అదనపు ఖర్చు అని వాపోతున్నారు. కాగా కూలీలతో పని అయ్యే అవకాశాలు కనిపించటం లేదని...అదనపు డబ్బులు ఖర్చులు చేసేందుకు ఇష్టం లేక కొంత మంది రైతులు వెనకడుగువేస్తున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ.

లాల్ సింగ్ తండా గ్రామ సర్పంచి భూక్య సావిత్రి

పాలేరు ఆర్.సీ అక్టోబర్ 29 ప్రజా జ్యోతి కూసుమంచి మండలం లాల్‌సింగ్ తండా గ్రామపంచాయతీ పరిధిలో రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు గురువారం సర్పంచ్ భూక్య సావిత్రి కోటేశ్వరరావు చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నిరుపేదల సంతింటి కలను సహకారం చేసిన మంత్రి పొంగులేటి శీనన్నకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. రాబోయే రెండు సంవత్సరాలలో పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లులు వచ్చేలాగా కృషి చేస్తానని తెలిపారు. ఇటువంటి నిరుపేదలకి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు కోటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి నిమ్మకాయల మధు, గ్రామ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ జాబితాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులను

పీఎం రాహత్ పథకంలో నమోదు చేయాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు సత్వర వైద్య సేవలు అందించి, ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా అమలు చేస్తున్న పీఎం రాహత్ పథకం క్రింద జిల్లాలోని ఆరోగ్యశ్రీ జాబితాలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ ఆసుపత్రులు తప్పని సరిగా నమోదు కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఎం రాహత్ పథకం నోడల్ అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పథకం లక్ష్యాలు, అమలు విధానం,ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వివరించారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఎంప్యానెల్ అయిన 60 ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులను పీఎం రాహత్ పథకంలో నమోదు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసం కలెక్టరేట్‌లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ప్రతి ఆసుపత్రి రిజిస్ట్రేషన్ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్‌కు అవసరమైన పత్రాల వివరాలను ఆసుపత్రులకు ముందుగానే తెలియజేయాలని సూచించారు.వచ్చే శనివారం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పిహెచ్‌సిలు),కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (సిహెచ్‌సీలు) అవసరమైన పత్రాలతో ఖమ్మం కలెక్టరేట్‌కు హాజరై పీఎం రాహత్ పథకంలో నమోదు చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి చేసేందుకు కలెక్టరేట్‌లో 10 కంప్యూటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఆదివారం అవసరమైన పరీక్షలు నిర్వహించి, వచ్చే సోమవారం నాటికి ప్రతి ఆసుపత్రి రిజిస్ట్రేషన్ పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఎంప్యానెల్ అయిన అన్ని ప్రైవేట్ ఆసుపత్రులకు సమాచారం అందించి, పీఎం రాహత్ పథకంలో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.రోడ్డు ప్రమాద

బాధితులకు 7 రోజుల వరకు 1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స,రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే 112 అత్యవసర సేవలకు ఫోన్ చేయాలనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. పీఎం రాహత్ పథకం ప్రయోజనాలు, ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి బాధితులకు సకాలంలో వైద్య సేవలు అందించడం ద్వారా ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు.జిల్లాలోని అన్ని ప్రమాద ప్రాంతాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులను జియో ట్యాగింగ్ చేసి మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదం జరిగిన ప్రాంతానికి సమీపంలోని ఆసుపత్రి వివరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని 108 అంబులెన్సులకు ట్రాకింగ్ పరికరాలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.అంబులెన్సుల కదలికలు, బాధితులను ఆసుపత్రులకు తరలించే విధానాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షించాలని ఆదేశించారు.ప్రమాదం జరిగిన ప్రాంతానికి సమీపంలోని తగిన వైద్య సదుపాయాలున్న ఆసుపత్రికి బాధితులను త్వరగా తరలించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.పీఎం రాహత్ పథకం ప్రధాన ఉద్దేశ్యం రోడ్డు ప్రమాద బాధితులకు డబ్బు లేక చికిత్స ఆలస్యం కాకుండా, 7 రోజుల వరకు 1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స అందించి వారి ప్రాణాలను కాపాడటమేనని, ఈ లక్ష్యం నెరవేరేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు.ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారిపై అధిక వేగం కారణంగా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ రహదారిపై ప్రమాదాల సంఖ్య అధికంగా ఉండటానికి గల కారణాలను సమగ్రంగా విశ్లేషించి,ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించాలని సూచించారు.అధిక వేగాన్ని నియంత్రించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని,ప్రమాదాల నివారణకు అధునాతన ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించా లని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలను పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పీఎం రాహత్ పథకం పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఏసిపి శ్రీనివాసులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి జగదీష్

ఖమ్మం 44వ డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి పట్టభద్రుల వివరాల సేకరణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ రెడ్డి విజయాన్ని లక్ష్యంగా చేసుకుని, పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమాన్ని ఖమ్మం నగరంలోని 44వ డివిజన్‌లో గురువారం ఉదయం 7 గంటల నుంచి నిర్వహించారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకుడు తుమ్మల యుగంధర్, అర్బన్ డీసీసీ అధ్యక్షుడు దీపక్ చౌదరి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి జగదీష్ చురుకుగా పాల్గొని,ఇంటింటికీ వెళ్లి ఓటు నమోదు చేసుకోని పట్టభద్రులను కలిశారు. అర్హులైన పట్టభద్రుల వివరాలు, అవసరమైన పత్రాలను సేకరించి ఆన్‌లైన్‌లో ఓటు నమోదు చేసుకునేలా సహకరించారు. పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలనే లక్ష్యంతో నాయకులు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాచర్ల తిరుమలరావు, మైనారిటీ నాయకుడు షేక్ హుసేన్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మహాసభల జయప్రదం కోరుతూ ఇంటింటి ప్రచారం

ఈనెల 30న మండలంలో భారీ బైక్ ర్యాలీ

నెలకొండపల్లి, అక్టోబర్ 29 ప్రజా జ్యోతి: అఖిల భారత కిసాన్ సభ(ఏఐకేఎస్) మహాసభల జయప్రదం కోరుతూ సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని మంద్రాజుపల్లి గ్రామంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి మాట్లాడుతూ నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండ పట్టణంలో అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభలను తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు ఏఐకేఎస్ జాతీయ నాయకులతోపాటు దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో అనుభవం కలిగిన రెండు వేల మంది రైతు ప్రతినిధులు పాల్గొంటారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధరలు, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయకుండా రైతాంగ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలు, పంటల గిట్టుబాటు ధరలు, వ్యవసాయ చట్టాలు తదితర సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణను రూపొందించడం జరుగుతుందన్నారు. తొలి రోజు 15వ తేదీన లక్షలాదిమంది రైతాంగం ప్రజలతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వేలాదిమంది సుశిక్షితులైన కార్యకర్తలతో రెడ్ షర్ట్ కవాతు నిర్వహించడం జరుగుతుందన్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ మహాసభలకు రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజానీకం హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహాసభలు జయప్రదం కోరుతూ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నేలకొండపల్లి మండలంలో చేపట్టిన భారీ బైక్ ర్యాలీకి పార్టీ కార్యకర్తలు రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేలకొండపల్లి పట్టణ కార్యదర్శి మందడపు మురళీకృష్ణ, బలుసు ప్రమీల, కాల్వకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు తిలకించిన ముప్వా కుటుంబ సభ్యులు

హోరాహోరీగా మహిళా కబడ్డీ పోటీలు

సత్తుపల్లి అక్టోబర్29(ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం నుంచి అట్టహాసంగా 73 రాష్ట్ర మహిళ కబడ్డీ పోటీలు మువ్వా యూత్ ఆధ్వర్యంలో ప్రారంభం అయినాయి. గురువారం కబడ్డీ పోటీలను తిలకించేందుకు తెలంగాణ రాష్ట్ర మాజీ ఇరిగేషన్ చైర్మన్, మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్ బాబు కుటుంబ సమేతంగా కబడ్డీ పోటీలను తిలకించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ పోటీలలో విశేష స్పందన ఉందని, రాష్ట్రవ్యాప్తంగా సత్తుపల్లి పేరు మారి మోగుతుందని, క్రీడల వల్ల మహిళలకు ఎంత ఉల్లాసాన్నిస్తుందని, పొగలేటి జన్మదిన సందర్భంగా ఇలాంటి క్రీడలు ఏర్పాటు చేపించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బేతుపల్లి సర్పంచ్ దొడ్డా రాజేంద్రప్రసాద్ (అమ్ములు) మట్టా ప్రసాద్,మట్టా రమేష్, కోటేశ్వరరావు, నాని,మువ్వా యూత్, కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు ఉన్నారు.

ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎంఎల్సీ ఓటు నమోదును వేగవంతం చేయాలి

ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దామళ్ళ సత్యం పిలుపు.

ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా ఇన్‌చార్జ్ గట్ల రాజన్న, సోషల్ మీడియా కన్వీనర్ ముక్కంటి సాయిచరణ్ పటేల్.

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఉమ్మడి ఖమ్మం,వరంగల్, నల్గొండ పట్టభద్రుల (గ్రాడ్యుయేట్) ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకో వాలని ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దామళ్ళ సత్యం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ గట్ల రాజన్న, ఉమ్మడి ఖమ్మం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ముక్కంటి సాయిచరణ్ పటేల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఓటు అత్యంత కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటర్ జాబితాలో నమోదు చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ ద్వారా ఓటు నమోదు చేసుకునే విధానంపై పట్టభద్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నాగార్జున, టౌన్ అధ్యక్షుడు కొప్పులరామారావు, యువజన విభాగం అధ్యక్షుడు తెలుపుట్లజగపతి బాబు, యువజన విభాగం ప్రధాన కార్యదర్శితిరుమలగురి జితేందర్, నాయకులు వినీత్ ఆధురీ అజాయ్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం హామీ ఏమైంది?

నిరుద్యోగ యువతకు రుణాలు అందించాలి

ఎస్సీ కార్పొరేషన్ రుణాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి, అక్టోంబర్ 29: రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు రుణాలు అందిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఆ హామీని అమలు చేయడంలో జాప్యం చేస్తోందని ఎంఆర్‌పీఎస్ నిరుద్యోగ యువ నాయకుడు యాతాకుల నాగేశ్వరరావు విమర్శించారు. 2024లో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న యువతకు ఇప్పటికీ రుణాలు అందకపోవడంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం నిరుద్యోగ యువత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. యువత స్వయం ఉపాధి పొందేందుకు ప్రకటించిన పథకాలను సమర్థంగా అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ ప్రచారానికి, క్షేత్రస్థాయిలో పథకాల అమలుకు మధ్య వ్యత్యాసం ఉందని విమర్శించారు. అదేవిధంగా, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందిస్తామని చెప్పినప్పటికీ, దరఖాస్తులు చేసుకుని ఏడాది గడుస్తున్నా లబ్ధిదారులకు ప్రయోజనం కలగడం లేదని నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎస్సీ వర్గాల సంక్షేమానికి కేటాయించిన నిధుల వినియోగంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, నిధుల కేటాయింపులు, ఖర్చుల వివరాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు, దళితులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో యువత, దళిత వర్గాల నుంచి తీవ్ర నిరసన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నిరుద్యోగ యువత సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని యాతాకుల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు

జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి గ్రంథాలయాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా అన్నారు. గురువారం సిటీ లైబ్రరీ లోని ఛాంబర్ లో చైర్మన్ గ్రంథాలయ సర్వసభ్య సమావేశం నిర్వహించి, బడ్జెట్ పై చర్చించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ, జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధి, పాఠకుల సౌకర్యాలు మరియు ఉద్యోగుల సంక్షేమం నిమిత్తం 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని సొంత భవనాలు కలిగిన గ్రంథాలయాల మరమ్మతులు, కలరింగ్, శానిటేషన్, నూతన భవనాలు, టాయిలెట్లు, మంచినీటి వసతి వంటి పనులకు, రీడింగ్ రూమ్‌ల నిర్వహణకు నిధులు కేటాయించామన్నారు. పాఠకులు, నిరుద్యోగ అభ్యర్థుల సౌలభ్యం కోసం కాంపిటీటివ్ రీడింగ్ మెటీరియల్స్, నూతన వార్తాపత్రికలు, మేగజైన్లు, బుక్ బైండింగ్ కొనుగోళ్లకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. గ్రంథాలయాల డిజిటలైజేషన్, ఇంటర్నెట్ సేవలు, కలర్ ప్రింటర్లు, అంధ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా విజువల్లీ ఛాలెంజ్ విభాగం ఏర్పాటుకు సాఫ్ట్‌వేర్, పరికరాల కొనుగోలుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రంథాలయ ఉద్యోగులకు ప్రయాణ భత్యాలు, లోన్స్ ఓ అడ్వాన్సులు, సీపీఎస్ పెన్షన్ స్కీమ్ సర్దుబాట్లు, కార్యాలయ నిర్వహణ ఖర్చులకు నిబంధనల ప్రకారం ఆమోదం తెలుపడం జరిగిందన్నారు. జిల్లాలోని గ్రామ పంచాయతీ ల నుండి సెస్ బకాయిలు చెల్లించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో గ్రంథాలయాలను మరింత అభివృద్ధి చేసి, చదువుకునే యువతకు, పాఠకులకు మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయంగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ.గౌస్, గ్రంథాలయ కార్యదర్శి పి.పద్మజ, జిల్లా వయోజన విద్య అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సేవిస్తున్న యువకుడిపై కేసు నమోదు

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: అదనపు ఎస్సై కాసర్ల రాజయ్య

తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి అక్టోంబర్ 29: మండలంలోని కొక్కిరేణి గ్రామ శివారులో నిర్జన ప్రదేశంలో గంజాయి సేవిస్తున్న యువకుడిని పోలీసులు పట్టుకున్నారు. గంజాయి గుర్తింపు పరీక్ష నిర్వహించగా ఫలితం సానుకూలంగా వచ్చినట్లు పోలీసులు తెలిపారు. దీంతో సంబంధిత యువకుడిపై మాదకద్రవ్యాల నియంత్రణ చట్టం (ఎన్‌డీపీఎస్) కింద కేసు నమోదు చేసి, ఖమ్మంలోని పునరావాస కేంద్రంలో చేర్పించినట్లు అదనపు ఎస్సై కాసర్ల రాజయ్య వెల్లడించారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం పోలీసులు యువతకు పలు సూచనలు చేశారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, విద్య, ఉపాధి, లక్ష్యాలపై దృష్టి సారించాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవితాన్ని అలవర్చుకోవాలని హెచ్చరించారు.

అనారోగ్యంతో బాధపడుతున్న మల్లెల వేలాద్రికి పరామర్శ

పరామర్శించిన మండల మాజీ జెడ్పీటీసీ బానోత్ కొండ

ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న గుండపనేని సుధాకర్ రావు

త్వరగా కోలుకోవాలని కోరుకున్న నాయకులు

బోనకల్, అక్టోబర్ 29(ప్రజా జ్యోతి): మండల కేంద్రమైన బోనకల్ గ్రామానికి చెందిన మల్లెల వేలాద్రి అనారోగ్యానికి గురైన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న మండల మాజీ జెడ్పీటీసీ బానోత్ కొండ, సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపునేని సుధాకర్ రావు గురువారం వారి స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. అనంతరం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు.. అనారోగ్యానికి గురైన మల్లెల వేలాద్రి త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. అనారోగ్య సమయంలో మనోధైర్యంతో ఉండాలని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉంటూ ఆయనకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఆపద సమయంలో తోటి మనుషులను పరామర్శించడం, వారికి ధైర్యం చెప్పడం సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. వేలాద్రి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో స్థానిక నాయకులు మోర్ల శ్రీను, యార్లగడ్డ రమేష్, గూగులోత్ నాగేశ్వరరావు, ఒరుగు నరసింహారావు, మరిదు శేషు, చిట్టూరి శ్రీనివాసరావు, మరీదు శివ, యార్లగడ్డ శ్రీను, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

బోనకల్, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి): కారు ఢీకొన్న ప్రమాదంలో బోనకల్ మండలానికి చెందిన వ్యక్తికి గాయాలైన సంఘటన వత్సవాయి మండలం దబ్బాకు పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన బోయినపల్లి నాగులమీర (26) శుభకార్యానికి గరుడేపల్లి వెళ్లి తిరిగి తన ద్విచక్ర వాహనం పై వస్తుండగా వత్సవాయి మండలం దబ్బకుపల్లి గ్రామం వద్ద కారు వచ్చి ఢీ కొట్టింది. ఈ ఘటన తో నాగులమీర కు తలకు గాయాలు అయ్యాయి , స్థానికులు వెంటనే కారులో దబ్బాకపల్లి నుండి తన స్వగ్రామం చొప్పకట్ల పాలెం తీసుకొస్తుండగా 108 కి సమాచారం అందించారు. వెంటనే 108 అక్కడికి చేరుకొని సిబ్బంది కోట భానుసహాన్, ఎం ఎం చక్రవర్తి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పంటల సాగు కు గోదావరి జలాలే శరణ్యం

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్

బోనకల్, అక్టోబర్ 29(ప్రజా జ్యోతి): ఖమ్మం జిల్లా వ్యవసాయ పంటల సాగుకు గోదావరి జలాలే శరణ్యమని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో రైతు సంఘం సభ్యత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఇప్పటికైనా సీతారామ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి ఖమ్మం జిల్లా కు సాగునీరు తాగునీరు అవసరాలను సంపూర్ణంగా అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని ప్రభుత్వాలను కోరారు. వ్యవసాయం రంగంలో వస్తున్న సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు యుద్ధప్రాతి పాతికతో చర్యలు తీసుకొని రైతులు పడుతున్న ఇబ్బందులను తక్షణమే శాశ్వత పరిష్కారానికి కావాల్సిన ఆర్థిక,భౌతిక మౌలిక వనరులను గుర్తించి రైతులను అన్ని విధాలుగా

ఆదుకోవాలని వారు అన్నారు. కూలీల కొరతతో వ్యవసాయ రంగంలో రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల పండించిన పంటలకు ప్రభుత్వం కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయటంలో వస్తున్న ఇబ్బందులనుండి ప్రత్యేకమైన చర్యల ద్వారా పరిష్కారం చూపి రైతులను అన్ని విధాల ఆదుకోవాలని వారు ప్రభుత్వాలను కోరారు. గ్రామీణ ప్రాంతంలో కూరగాయల సాగు అవకాశం ఉన్న, కోతులు బెడద వల్ల కనీసం కూరగాయలు సాగు కూడా చేసుకునే పరిస్థితి లేకపోవడం రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడవలసిన పరిస్థితి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కోతుల బెడద నుండి కూరగాయల సాగు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పారుపల్లి నరసింహారావు ,సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, కొమ్మినేని వెంకటేశ్వరరావు ,మదుపల్లి వెంకటేశ్వర్లు, వంగాల నరసింహ, పారుపల్లి రాఘవులు, గుడిద కృష్ణ ,కొంగర కృష్ణయ్య ,ఏలూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుడైన నా బిడ్డను ఆదుకోండి

- కన్న బిడ్డ కోసం తపన పడుతున్న జాను శశికళ దంపతులు
- కూలికి వెళితేనే పూట గడవని పరిస్థితి
- భార్యా,బిడ్డల వైద్యానికి నెలకు 15 నుండి 20వేల రూపాయలు ఖర్చు
- చేసిన కష్టమంతా భార్య బిడ్డల వైద్యానికి సరిపోతుంది
- పుట్టుకతోనే 6 సంవత్సరాల నుండి మంచానికే పరిమితమైన వికలాంగ బాలుడు రుష్విక్
- ఉండటానికి సరిగా ఇల్లు లేదు
- అమ్మానాన్న అని పిలిపించుకునే యోగ్యం మాకు లేదు
- నా బిడ్డకు పెన్షన్ మంజూరు చేయండి
- నాకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించండి
- ప్రభుత్వాన్ని కన్నీటిపర్వంతో వేడుకుంటున్న రుస్విక్ కన్న తల్లిదండ్రులు జాను శశికళ దంపతులు

బోనకల్, అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి):

వికలాంగుడైన నా బిడ్డను ఆదుకోండి అంటూ ఓ కన్నతండ్రి ఆవేదన చెందుతున్న సంఘటన బోనకల్ మండల కేంద్రంలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే... బోనకల్ మండల కేంద్రానికి చెందిన గిరిజన నిరుపేద కుటుంబం అయిన భూక్యా జాను శశికళ దంపతుల కుమారుడు రిష్విక్ పుట్టుకతోనే వికలాంగుడు. కూలికి వెళితేనే పూట గడవని పరిస్థితి వారిది. ఇల్లు కూడా సరిగా లేక రేకుల షెడ్డు వేసుకుని నివాసం ఉంటున్నారు. చేసిన కూలి డబ్బులతో తన బిడ్డ రుష్విక్ కోలుకుంటాడేమోనని ఎన్నో డబ్బులు వైద్యం కొరకు దార బోస్తున్నాడు. అయినా సరే తన బిడ్డ కోలుకోలేని పరిస్థితి ఉండడంతో సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్ కు ఆశ్రయించాడు. ఇల్లు కూడా సరిగా లేదని తన గోడును అధికారులకు విన్నవించుకున్నాడు. కనీసం తన బిడ్డకు పెన్షన్ కూడా రావడం లేదని వాపోయాడు. దీనికి తోడు తన భార్య శశికళ కు కూడా ఆరోగ్యం బాగాలేదని అధికారులతో అన్నాడు. తన భార్య ఆరోగ్యం బాగాలేకపోయినా తన కుమారుడు రిష్విక్ ను చూసుకోవడానికి ఇంటి వద్దనే ఉంటూ బిడ్డ బాగోగులు చూసుకుంటుంది అన్నాడు. భర్త జాను చేసిన కూలి డబ్బులతోనే తన భార్య, కుమారుడి వైద్యానికి కూడా సరిపోవని పరిస్థితి ఉందన్నాడు. తన బిడ్డ వైద్యానికి ఎన్ని ఆస్పత్రులకు వెళ్లిన ప్రయోజనం లేక ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి ఉందని తండ్రి ఆవేదనతో అంటున్నాడు. పుట్టుకతోనే వికలాంగుడైన నా

కుమారుడు గత 6 సంవత్సరాల నుండి మంచానికి పరిమితమయ్యాడు. కనీసం కన్న తల్లిదండ్రులకు అమ్మానాన్న అని పిలిపించుకునే యోగ్యం కూడా మాకు లేదని ఆ తండ్రి కన్నీరు మున్నీరు అవుతున్నాడు. నిరుపేద కుటుంబంలో జన్మించిన నేను ఇల్లు సరిగా లేక చేసిన కష్టం అంతా భార్యా బిడ్డల వైద్యానికి సరిపోతుందన్నాడు. నెలకు ఇద్దరికీ కలిపి 15 నుండి 20వేల రూపాయలు ఖర్చవుతుందని వాపోయాడు. ఉండడానికి సరిగా ఇల్లు లేక వర్షాకాలం వస్తే తన ఇంట్లో ఉండలేని పరిస్థితి ఉందంటున్నాడు. రాత్రిపూట తనకున్న రేకుల షెడ్ లో పడుకోవటానికి కూడా భయం భయంగా ఉందన్నాడు. వర్షాకాలం వస్తే ఇంట్లోకి విష సర్పాలు కూడా వస్తున్నాయని ఖమ్మం కలెక్టర్ గ్రీవెన్స్ లో అధికారులకు విన్నవించుకుంటూ కన్నీటి పర్వతమయ్యాడు. కనీసం తన ఇల్లు, తన భార్య బిడ్డల పరిస్థితి చూసైనా అధికారులు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం లేదని ఆవేదనతో అంటున్నాడు. ఇకనైనా ప్రభుత్వం తన బిడ్డ వికలాంగుడైన రుస్విక్ కు పెన్షన్ మంజూరు చేయాలని, ఇల్లు సరిగా లేని తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అధికారులను వేడుకున్నాడు.

మృతుల కుటుంబాలను పరామర్శించి, నివాళులర్పించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి

వేంసూరు, అక్టోబర్ 29:ప్రజాజ్యోతి సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి గురువారం వేంసూరు మండలం వెంకటాపురం గ్రామంలో పర్యటించి, ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించారు. వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు జంగా శ్రీనివాస్ రెడ్డి తల్లి జంగా కళావతి ఇటీవల మృతి చెందడంతో, వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా, అదే గ్రామానికి చెందిన గొర్ల వినోద్ కుమార్ రెడ్డి ఇటీవల మృతి చెందడంతో, వారి చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పిస్తూ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల సోమిరెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ నీనో ప్రభావాన్ని రాజకీయాలు చేస్తున్నారు.

స్వార్థ రాజకీయాలు చేస్తున్నారు. వారు బుద్ధి మార్చుకోవాలి : వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్.

కారేపల్లి, అక్టోబర్ 29 ప్రజా జ్యోతి : ప్రపంచ వ్యాప్తంగా పసిఫిక్ మహాసముద్రం లో ఏర్పడిన ప్రకృతి వైపరీత్యం మూలంగా వస్తున్న ఎల్ నీనో ప్రభావం తో వర్షాలు లేక అన్నిచోట్లా కరువు తాండవిస్తుంటే దానిని కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిందని ప్రతిపక్ష నాయకులు కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు లు చెప్పడం వారి విజ్ఞత కే వదిలేస్తున్నాం అని, దాన్ని ఎవరు సృష్టించలేరు అన్న విషయం తెలియకుండా కేవలం రాజకీయ దురుద్దేశంతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ని, ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసే రాజకీయాలు సరైనవి కావని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ అన్నారు. గురువారం సింగరేణి మండలం చిన్నమడంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతరాములవారి ఆలయాన్ని సందర్శించారు. ఎమ్మెల్యే కు ఆలయ అర్చకులు గ్రామస్తులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఆలయంలో సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .అనంతరం సర్వ శ్రేయ నిధులు 25 లక్షలతో ఆలయ ముఖ తోరణ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రతికూల సమయం లో రాష్ట్ర ప్రజలకి అందుబాటులో ఉండి ,దాని ప్రభావాలు, తీసుకోవాల్సిన సూచనలు ప్రజలకు ఇవ్వాల్సింది పోయి, వారి రాజకీయ ప్రేరణ ల కోసం ఇష్టం వచ్చిన విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని, ఇలాంటి తప్పుడు ప్రసారాలు చేస్తే వారికి ప్రజలు సరైన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని గత పాలకులు అప్పులపాలు చేసి వెళితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక వారు చేసిన అప్పులకి

వడ్డీలు కడుతూ ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజాభివృద్ధికి కృషి చేస్తున్నాము రాష్ట్రంలో ఎల్ ని నో ప్రభావంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుండే టిఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించి వారి స్వార్థం కోసం స్వార్థ రాజకీయాలు చేస్తున్నారు. ప్రజలు అర్థం చేసుకుంటూ ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు.

అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయం తో పని చేస్తే అభివృద్ధి

అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయం తో పనిచేస్తు ఉంటే గ్రామాలలో అభివృద్ధి వేగవంతంగా పరుగులు పెడుతుందని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని మొట్లగూడెం వెంకటేశ్వర కళ్యాణ మండపం లో మాణిక్యారం క్లస్టర్ స్థాయి 10 గ్రామపంచాయితీ ల సర్పంచ్ లు స్థానిక అధికారులతో గురువారం ఎమ్మెల్యే సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి, అభివృద్ధి విషయాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు తమ అభివృద్ధి నివేదికలను చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక ప్రజాప్రతినిధులు సైతం అధికారులతో గౌరవంగా మెలుగుతూ పనులు చేసుకోవాలని, గ్రామాల అభివృద్ధికి కావాల్సిన అభివృద్ధి నిధులు ఎంతైనా సరే మంజూరు చేయించడానికి తాను ఎల్లప్పుడూ ముందు ఉంటానని తెలిపారు. అధికారులు కూడా తమ శాఖ ల పరిధి లో విషయాలపై తనకు ఎప్పటికప్పుడు ప్రతిపాదనలు పంపించాలని కోరారు.ఎవరు కూడా రాజకీయ దురుద్దేశాలు పెట్టుకోకుండా పనులు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరస పట్టాభి రామారావు, దేవాదాయ శాఖ తరపున పగడాల మోహన్ కృష్ణ, ఎంపీడీఓ బి.పద్మ, తహసీల్దార్ వి . వెంకటేశ్వర్లు, అధికారులు, మండలపార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, గాదెపాడు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,పంచాయితీ సర్పంచ్ లు భానోత్ పద్మ రూపలా నాయక్, గూగులోత్ సుజాత, పొడుగు పెంటయ్య, మంగ, బానోత్ హీరాలాల్, మేదరి టోనీ,దా రవాత్ హేమలత,భద్రం, పూసం ఎల్లయ్య, మాజీ ఎంపీపీలు పగడాల మంజుల, బానోత్ దేవులా నాయక్ , పెద్ద బోయిన ఉమాశంకర్, గుగులోత్ భీముడు, దూడ అర్జున్ రావు,భావసింగ్, అడ్డగోడ ఐలయ్య, అడప పుల్లారావు, రూపుల, ఉపేందర్,షఫీ మజ్జు, గాంధీ, పవన్, ఎండి హనీఫ్,అదేర్ల రాములు,నిర్మల, రాజు, సెట్ రాం, నవీన్ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

మేధావులు ఎన్నుకొనే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు వేగవంతం చేయాలి

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి మేధావులు ఎన్నుకొనే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు ప్రక్రియపై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు సౌజన్యంతో ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రయివేట్ విద్యాసంస్థల అధినేతలు,న్యాయవాదులు,గ్రనైట్ అసోసియేషన్ నాయకులతో ఓటు నమోదు వేగవంతం చేయటంలో మీ అందరి పాత్ర ముఖ్యమని,అందరు సహకరించాలని నిర్వహించిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కోరారు.అదేవిధంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకొనేందుకు,మత ఛాందస భావాలను తరిమి కొట్టేందుకు,భవిష్యత్ తరాలకు బాసటగా నిలిచేందుకు ప్రయివేట్ విద్యాసంస్థల అధినేతలు,ఉద్యోగ సంఘాల నేతలు,న్యాయవాదులు, గ్రానైట్ అసోసియేషన్ నాయకులు,మేధావులు పట్టభద్రులలో చైతన్యం నింపి ఓటు నమోదు వేగవంతం చేయటంలో సహకరించాలని ప్రయివేట్ ఫంక్షన్ లో నిర్వహించిన వేదిక ద్వారా కోరిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. అదే విధంగా జిల్లాలో పెద్ద ఎత్తున మన జిల్లా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి లతో మేధావులతో ఒక సభ ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,ఉద్యోగ సంఘాల నాయకులు విజయ్,నరేంద్ర స్వరూప్,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు తదితర నాయకులు పాల్గొన్నారు.

నీటి సమస్యలు రాకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

భరణిపాడు గ్రామసభ లో అధికారులు సూచనలు

వేంసూరు అక్టోబర్ 29 ప్రజాజ్యోతి భరణిపాడు గ్రామంలో గురువారం జరిగిన గ్రామ సభ లో ప్రజలు నీటి సమస్యలు రాకుండా జాగ్రత్తగా ఉండాలని అధికారులు చూపించారు ఎల్నినో ప్రభావం కార్యక్రమం గురించి గ్రామ సభ నిర్వహించటం జరిగింది అంతేకాకుండా మనకు ఉన్న నీటి సమస్యలు మరియు చేపట్టవలసిన ఆరుతడి పంటలు సాగునీరు త్రాగు నీటిసరఫరా గురించి మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది ఏ ఈ ఓ మరియు ఇరిగేషన్ జె ఈ జీ పి ఓ సొసైటీ అధ్యక్షులు నాయకులు అంగన్వాడీ టీచర్స్ ఏ ఎన్ ఎం ఆశా వర్కర్లు టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

చేతికొచ్చిన పంట నేలపాలు.

-మొదటిపేజీ తరువాయి

తురకగూడెం గ్రామానికి చెందిన గణపారపు రవికి చెందిన రెండు ఎకరాలు , కిష్టాపురం గ్రామానికి చెందిన కేశవరెడ్డి వరి పంట కూడా నేలవాలింది. అలాగే పాలేరు, కూసుమంచి తదితర గ్రామాల్లోనూ పలువురు రైతులకు చెందిన వరి పొలాలు నేలకొరిగాయి.ఇప్పటికే పెట్టుబడిగా వేలాది రూపాయలు వెచ్చించామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి వైపరీత్యం కారణంగా నష్టం వాటిల్లడంతో పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారు. నేలకొరిగిన పంటను కోయడం కష్టంగా మారడంతో పాటు, దిగుబడిపై కూడా ప్రభావం పడుతుందని ఆందోళన చెందుతున్నారు. తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన వరి పంటలను వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పూర్తిస్థాయిలో నష్టాన్ని అంచనా వేయాలని రైతులు కోరుతున్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నేలకొరిగిన వరి పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

తుఫాన్ కారణంగా కూసుమంచి మండలంలో నేలకొరిగిన వరి పంటలను వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేశారు. ఈ మేరకు దాదాపు 300 ఎకరాల్లో వరి పంట నేలకొరిగినట్లు ప్రాథమిక అంచనా . ఈ మొత్తం పంట నష్టాన్ని ప్రభుత్వ అధికారులకు నివేదిక అందించనున్నట్లు తెలిపారు. పరిశీలించిన వారిలో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య , డివిజన్ సహాయక అధికారి రాజేష్ ,మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, ఏఈఓ జానీ బాబా రైతులు ఉన్నారు.

వేంసూరు మండలంలో అంగన్‌వాడీ కేంద్రం ఆకస్మిక తనిఖీ

వేంసూరు, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) ఖమ్మం జిల్లా పరిధిలోని వేంసూరు గ్రామం, ప్రగతి నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని స్థానిక ఎంపీడీఓ కావ్య మరియు వేంసూరు సర్పంచ్ ఎండీ ఫక్రుద్దీన్ సంయుక్తంగా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుతున్న సేవలను టీచర్ జుపూడి. పుష్ప కుమారిని అడిగి తెలుసుకున్నారు.అక్కడ ఉన్న ఫైల్స్ ను ఎంపీడీఓ కావ్య క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రధానంగా కింద పేర్కొన్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు: రికార్డుల పరిశీలన: అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించాల్సిన హాజరు పట్టీలు, పౌష్టికాహార స్టాక్ రిజిస్టర్లు, మరియు చిన్నారుల ఆరోగ్య వివరాలకు సంబంధించిన రికార్డులను ఎంపీడీఓ కావ్య పరిశీలించారు. పౌష్టికాహార పంపిణీ: ప్రభుత్వ నిబంధనల ప్రకారం గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం (బాల సంజీవని, గుడ్లు, పాలు మొదలైనవి) సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. చిన్నారుల అభ్యసన మరియు వసతులు: కేంద్రంలో చిన్న పిల్లలకు అందిస్తున్న ప్రాథమిక విద్య, ఆటపాటలు మరియు కేంద్రంలో ఉన్న మౌలిక వసతులను పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం: ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులందరికీ సక్రమంగా అందేలా చూడటంలో భాగంగా సర్పంచ్ ఎండీ ఫక్రుద్దీన్ కూడా అధికారులతో పాటు కేంద్రంలోని పరిస్థితులను పర్యవేక్షించారు.

అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా చూసేందుకు అధికారులు తరచూ ఇలాంటి ఆకస్మిక తనిఖీలు చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫక్రుద్దీన్ తో పాటుగా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెల్లి.నరసింహ స్వామి, పిల్లి పుల్లారావు, నక్క.శ్యాంబాబు, అశోక్, రహీం, బింగి.మురళి, లాల్ బుడే మొదలైన పాల్గొన్నారు

సోమయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

బొగ్గవరపు సోమయ్య దశ దిశ కర్మకు హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూతి

బోనకల్, అక్టోబర్ 29(ప్రజా జ్యోతి) : బోనకల్ మండల పరిధిలోగల చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొగ్గవరపు సోమయ్య దశదిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ హాజరై వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ... బొగ్గవరపు సోమయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణతో పనిచేసిన నాయకుడు సోమయ్య అని, కాంగ్రెస్ పార్టీకి సోమయ్య చేసిన కృషి మరువలేమని అన్నారు. నివాళులర్పించిన వారిలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నందాల నిరంజన్, మేకల వేలాద్రి, ఎర్రశెట్టి సుబ్బారావు, మర్రుకట్ల సంజీవరావు,యడ్లపల్లి వీరయ్య చౌదరి, తాళ్లూరి రామారావు తదితర నాయకులు ఉన్నారు.

యాసంగిలో ఆరుతడి పంటలనే సాగు చేయాలి

మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి

పాలేరు ఆర్.సీ అక్టోబర్ 29 ప్రజా జ్యోతి కూసుమంచి మండలంలోని గట్టుసింగారం, పెరికసింగారం మరియు తుమ్మలతండా గ్రామాలలో బుధవారం కురిసిన వర్షానికి నేలకొరిగిన వరి పంటను సహాయ వ్యవసాయ సంచాలకులు రాజేష్ మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం వరి పొలాలు పాలు పోసుకునే దశ నుండి గింజ గట్టి పడే దశలో ఉన్నందున, పడిపోయిన పొలాలు నీటిలో మునిగి ఉంటే ఒక లీటరు నీటికి 50 గ్రాముల ఉప్పును కలిపి ఆ ద్రావణాన్ని పిచికారి చేయడం వల్ల గింజ మొలకెత్తకుండా ఉంటుందని సూచించారు. పొలాల్లో నిలువ ఉన్న నీటిని వెంటనే తీసేసి పొలాన్ని ఆరనివ్వాలని సూచించారు. అనంతరం పరికసింగారం గ్రామంలో యాసంగిలో వారికి ప్రత్యామ్నాయంగా వేసుకోవాల్సిన పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

నగర అభివృద్ధి పనులను వేగవంతం చేసి
నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ డిసెంబర్ నాటికి పూర్తి చేయాలి

భవన నిర్మాణ అనుమతులు, లేఅవుట్ల మంజూరులో నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలి

భూగర్భ మురుగునీటి పారుదల పనులు ఫిబ్రవరి 2027 నాటికి వంద శాతం పూర్తి చేయాలి

యూఐడీఎఫ్ నిధులతో మంజూరైన ప్రారంభం కాని 30 పనులను వెంటనే ప్రారంభించాలి

ఆస్తి పన్ను వసూళ్లు వంద శాతం సాధించాలి

ప్రభుత్వ భూములను పరి రక్షించాలి

ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలను తొలగించాలి

ఖమ్మం ఖిల్లా రోప్‌వేకు మెరుగైన అప్రోచ్ రోడ్డు ఏర్పాటు చేయాలి

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పనితీరుపై అధికారులతో సమీక్షించిన మంత్రి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.నగరంలో పట్టణ ప్రణాళిక,భవన నిర్మాణ అనుమతులు,మౌళిక సదుపాయాల కల్పన,పారిశుధ్యం, పన్నుల వసూళ్లు,తదితర అంశాలపై గురువారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్షించారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి ఖమ్మం నగర పరిధిలో లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించి డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.అర్హులైన లబ్ధిదారులకు లేఅవుట్ అనుమతులు సకాలంలో మంజూరు చేయాలని, అనుమతుల కోసం వచ్చే దరఖాస్తుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి 15 రోజులకు ఒకసారి సంబంధిత శాఖల అధికారులతో లేఅవుట్ అనుమతులపై సమీక్ష సమావేశం నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశాల్లో నీటిపారుదల శాఖ అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని,చెరువులు, నీటి వనరుల పరిధిలోని ఎఫ్‌టీఎల్,బఫర్ జోన్లలో ఎలాంటి అనుమతులు మంజూరు కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.భవన నిర్మాణాలపై నిరంతర పర్యవేక్షణ,నగరంలో భవన నిర్మాణ అనుమతులను నిబంధనల ప్రకారం మాత్రమే మంజూరు చేయాలని మంత్రి ఆదేశించారు.మంజూరైన అనుమతులకు అనుగుణంగానే నిర్మాణాలు జరిగేలా టౌన్ ప్లానింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.నిర్మాణాలు పూర్తయిన భవనాలకు నిబంధనల మేరకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు వీలైనంత త్వరగా జారీ చేయాలని తెలిపారు. టౌన్ ప్లానింగ్ అధికారులకు డివిజన్ల వారీగా బాధ్యతలు అప్పగించి,నగరంలో క్రమబద్ధమైన పట్టణ ప్రణాళిక అమలయ్యేలా చూడాలన్నారు.యూఐడీఎఫ్ నిధులతో మంజూరైన పనుల్లో ఇప్పటివరకు ప్రారంభం కాని 30 పనులను వెంటనే ప్రారంభించి,వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు.నగరంలో కొనసాగుతున్న భూగర్భ మురుగునీటి పారుదల పనులను ఫిబ్రవరి 2027 నాటికి వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. నగరంలో నిర్మాణంలో ఉన్న మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్టీపీ) పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఎస్టీపీలో శుద్ధి చేసిన నీటిని నగరంలోని రహదారుల మధ్య డివైడర్లలో ఉన్న మొక్కలకు నీరు అందించేందుకు వినియోగించాలని తెలిపారు.శుద్ధి చేసిన నీటిని సమర్థవంతంగా వినియోగించడంతో పాటు నగరంలో పచ్చదనాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.పన్నుల వసూళ్లలో వంద శాతం లక్ష్యం సాధించాలి.నగరంలో ఆస్తిపన్నుతో పాటు నీటి సరఫరా, ఇతర మున్సిపల్ పన్నుల వసూళ్లను వంద శాతం పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పన్నుల వసూళ్లలో వెనుక బడిన ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.నగర పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన యంత్రాలు, పరికరాల సంఖ్యను పెంచాలని తెలిపారు. పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించి,నగరంలోని అన్ని ప్రాంతాల్లో పరిశుభ్రతను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు.ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు,ఖమ్మం నగర పరిధిలోని ప్రభుత్వ భూములను ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించాలని మంత్రి సూచించారు. తహసీల్దార్లు మున్సిపల్ కమిషనర్‌తో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ భూములను గుర్తించి,వాటి పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆర్ అండ్ బీ అతిథి గృహం,బడ్జెట్ హోటల్,ఇంటిగ్రేటెడ్ డివిజన్ కార్యాలయ నిర్మాణాలకు అవసరమైన స్థలాలను సకాలంలో గుర్తించి అందుబాటులోకి తీసుకురావాలని తహసీల్దార్లకు సూచించారు. నగరంలో ఎక్కడా ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు ఉండకూడదని, పాదచారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.టేకులపల్లి బ్రిడ్జి వద్ద ప్రజల భద్రతకు అవసరమైన రక్షణ ఏర్పాట్ల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఖిల్లా రోప్‌వేకు అప్రోచ్ రోడ్డు బీసీ హాస్టళ్ల పనులు పూర్తి చేయాలి.ఖమ్మం ఖిల్లా రోప్‌వేకు చేరుకునేందుకు వీలుగా మెరుగైన అప్రోచ్ రోడ్డు ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు.నగరంలో నిర్మాణంలో ఉన్న మూడు బీసీ హాస్టళ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. నగర అభివృద్ధికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ప్రజలకు మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్య కేసులో

మిస్టరీని ఛేదించిన పోలీసుల బృందం

హత్య కేసులో నలుగురిని నిందితులను అరెస్ట్ చేసి మీడియా ముందు ప్రవేశపెట్టిన సీపీ

ఆర్థిక లవాదేవీలా ఇంకేమైనా ఇతర విషయాల అనే కోణాంలో దర్యాప్తు

నిందితులు ఖమ్మం రూరల్ మండలంలోని తెల్దారుపల్లి గ్రామ వాసులుగా గుర్తింపు

చింతకాని అక్టోబర్ 29(ప్రజాజ్యోతి(ప్రతినిధి)(ప్రతినిధి) పాతర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్య కేసులో నలుగురు నిందితుల అరెస్ట్ –అనుభవజ్ఞులైన పోలీస్ అధికారుల పర్యవేక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఫోరెన్సిక్ ఆధారాలతోదర్యాప్తు. ఖమ్మం జిల్లా, చింతకాని మండలం, పాతర్లపాడు గ్రామానికి చెందిన సామినేని రామారావు. వయస్సు 72 సంవత్సరాలు, 31.10.2025 తేదీన తెల్లవారుజామున తన ఇంటి పక్కన ఉన్న కొట్టంలో హత్యకు గురయ్యారు. ఈ ఘటనపై చింతకాని పోలీస్ స్టేషన్లో జీ. చీ. 324/2025, భారతీయ న్యాయ సంహిత (దీచీ) సెక్షన్ 103(1) మరియు సెక్షన్ 190 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా క్లూస్ టీమ్ మరియు ఫోరెన్సిక్ సైన్స్ బృందం సహాయంతో సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. నిందితులకు సంబంధించినవిగా అనుమానిస్తున్న చెప్పులు మరియు కాలి ముద్రలు, ఎరుపు రంగు వస్త్రపు ముక్క, తెలుపు రంగుపై నల్లని గీతలు ఉన్న వస్త్రపు ముక్క, కత్తి కవర్లో పాటు ఇతర భౌతిక ఆధారాలను సేకరించారు. మృతుడి శరీరంపై ఉన్న గాయాలు, సంఘటనా స్థల పరిస్థితులు మరియు సాక్షుల వాంగ్మూలాలను కూడా పరిశీలించారు.సాంకేతిక ఆధారాల విశ్లేషణ నిందితులను గుర్తించేందుకు పోలీసులు విస్తృత స్థాయిలో సాంకేతిక దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా, ఫిర్యాదులో పేర్కొన్న అనుమానితులు, సాక్షులు మరియు ఫిర్యాదుదారు తెలిపిన వివరాల ఆధారంగా గుర్తించిన మొత్తం 24 మంది వ్యక్తులకు పాలిగ్రాఫ్ పరీక్షలు నిర్వహించేందుకు ఖమ్మంలోని గౌరవనీయ ××× అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును అనుమతి కోరారు, కోర్టు సమన్లు అందుకున్న వారిలో ఆరుగురు అనుమానితులు స్వచ్ఛందంగా పరీక్షలకు సమ్మతి తెలిపారు. తదనుగుణంగా, 2026 జనవరి నెలలో కర్ణాటక రాష్ట్రం, బెంగళూరులోని ఫోరెన్సిక్ ల్యాబొరేటరీలో ఈ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల నివేదికలను దర్యాప్తులో సేకరించిన ఇతర ఆధారాలతో కలిపి పరిశీలించగా, కొన్ని సంబంధిత ఆధారాలు లభించాయి.దర్యాప్తును మరింత బలోపేతం చేసేందుకు గుజరాత్ రాష్ట్రం, గాంధీనగర్ లోని నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ (ఎన్ఎఫ్ఎస్యూ) నిపుణుల సహాయం కోరారు. ఆరుగురు సభ్యులతో కూడిన నిపుణుల బృందం ఖమ్మంకు వచ్చి ఫోరెన్సిక్ విశ్లేషణ నిర్వహించింది. ఈ విశ్లేషణ ద్వారా లభించిన సమాచారాన్ని కేసులో అందుబాటులో ఉన్న ఇతర

ఆధారాలతో కలిపి పరిశీలించారు.నలుగురు నిందితుల దర్యాప్తులో సేకరించిన భౌతిక మరియు సాంకేతిక ఆధారాలు, ఇతర సంబంధిత సమాచారాన్ని విశ్లేషించిన అనంతరం నలుగురు నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది.అరెస్టయిన నిందితుల వివరాలూ–1) బోడపట్ల శ్రీనివాసరావు ఏ మెంటల్ శ్రీను, తండ్రి: పుల్లయ్య (లేట్), వయస్సు: 34 సంవత్సరాలు, కులం: గౌడ్, వృత్తి: మేస్త్రీ పని, నివాసం: మాలముత్యాలమ్మ సెంటర్, తెల్దారుపల్లి గ్రామం, ఖమ్మం రూరల్ మండలం. ూా–2) నూకల లింగయ్య, తండ్రి: సైదులు (లేట్), వయస్సు: 43 సంవత్సరాలు, కులం: యాదవ, వృత్తి: వ్యవసాయం, నివాసం: చావడి సెంటర్, తెల్దారుపల్లి గ్రామం, ఖమ్మం రూరల్ మండలం. ూా–3) మల్లారపు లక్ష్మయ్య, తండ్రి: రామయ్య (లేట్), వయస్సు: 24 సంవత్సరాలు, కులం: గౌడ్, వృత్తి: పెయింటర్ పని, నివాసం: తెల్దారుపల్లి గ్రామం, ఖమ్మం రూరల్ మండలం. ూా–4) కర్లపూడి ఉదయ్ కుమార్ ఏ రుక్మాన్ కుమార్. తండ్రి ఆదినారాయణ, వయస్సు: 39 సంవత్సరాలు, కులం: మాల, వృత్తి: పెయింటింగ్ పని, నివాసం: తెల్దారుపల్లి గ్రామం, ఖమ్మం రూరల్ మండలం. నిందితుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులు 1. నేరానికి ఉపయోగించినట్లు ఆరోపణలు ఉన్న రెండు కత్తులు.. నిందితులు రెక్కీ నిర్వహించే సమయంలో ఉపయోగించినట్లు ఆరోపణలు ఉన్న నాలుగు సెల్ ఫోన్లు.దర్యాప్తులో పాల్గొన్న అధికారులు

పర్యవేక్షణ మరియు దర్యాప్తు బృందం

ఎస్. సారంగపాణి, ఏసిపి, వైరా దర్యాప్తుపై సమగ్ర పర్యవేక్షణ అధికారి.వై. వెంకట ప్రసాద్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, వైరా దర్యాప్తు అధికారి.వీరేందర్ మరియు జి. నరేష్, సబ్ ఇన్స్పెక్టర్లు ఆఫ్ పోలీస్ సహాయ దర్యాప్తు అధికారులు, దర్యాప్తులో విశేష ప్రతిభ కనబరిచిన వైరా ఏసీపి ఎస్ సారంగపాణి, వైరా సి ఐ వై. వెంకట ప్రసాద్ మరియు బృందంలోని ఇతర అధికారులను ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గారు అభినందించి, వారికి రివార్డులు అందజేశారు.ఈ ప్రెస్ మీట్లో సునీల్ దత్. ఐపీఎస్ మిగతా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

మార్చి నాటికి భారత్‌లో ఎండలతో 55 వేల మరణాల ముప్పు?

భారత్‌కు ఎల్‌నినో రూపంలో మరో వాతావరణ ముప్పు పొంచి ఉందా? రాబోయే నెలల్లో అసాధారణ ఉష్ణోగ్రతలు ప్రాణనష్టాన్ని పెంచే ప్రమాదం ఉందని తాజా పరిశోధన ఆధారిత అంచనాలు హెచ్చరిస్తున్నాయి. అమెరికాలోని షికాగో విశ్వవిద్యాలయానికి చెందిన 'క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్' రూపొందించిన కొత్త ట్రాకర్ ప్రకారం.. 2026 అక్టోబర్ నుంచి 2027 మార్చి వరకు భారత్‌లో అధిక వేడి కారణంగా సాధారణ స్థాయికి మించి సుమారు 55 వేల మరణాలు సంభవించే అవకాశం ఉంది. వీటిలో ఎక్కువ భాగం మార్చిలోనే నమోదయ్యే ప్రమాదం ఉందని అంచనా. ఇది వాతావరణ సమాచారం, ఉష్ణోగ్రతల అంచనాలు, గతంలో వేడికి సంబంధించిన మరణాల మధ్య ఉన్న సంబంధాల ఆధారంగా రూపొందించిన నమూనా అంచనా మాత్రమే. వాస్తవంగా ఎంతమంది మరణిస్తారో ఇది కచ్చితంగా చెప్పడం లేదు. ఎల్‌నినో అంటే పసిఫిక్ మహాసముద్రంలోని మధ్య, తూర్పు ప్రాంతాల్లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగడం. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా గాలుల దిశ, వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో మార్పులు వస్తాయి. ఈసారి ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండవచ్చని కొందరు నిపుణులు భావిస్తున్నారు. ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యుఎంఓ) కూడా ఈ ఏడాది ఎల్‌నినో బలంగా ఉందని, డిసెంబర్‌లో గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని హెచ్చరించింది. దీని ప్రభావాలు 2027 ప్రారంభం వరకు కొనసాగవచ్చని అంచనా. కొత్త ట్రాకర్ అంచనాల ప్రకారం.. అక్టోబర్ నుంచి వచ్చే ఏడాది మార్చి వరకు ప్రపంచవ్యాప్తంగా అధిక వేడి కారణంగా సాధారణ స్థాయికి మించి సుమారు 3.73 లక్షల మరణాలు సంభవించే అవకాశం ఉంది.

డిజిటల్ మోసాలకు బ్యాంకులే నష్టపరిహారం చెల్లించేలా జవాబుదారీగా చేయాలి

డిజిటల్ మోసాలు పెరుగుతున్న వేళ సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. డిజిటల్ మోసాల బాధితులకు నష్ట పరిహారం చెల్లించేలా బ్యాంకులను జవాబుదారీగా చేయాలని చెప్పింది. ఒకవేళ బ్యాంక్? తగిన శ్రద్ధ వహించడంలో విఫలమవడం వల్లే మోసం జరిగినట్లు రుజువైతే, డిజిటల్ అరెస్టుల వంటి నేరాల బాధితులకు వారు కోల్పోయిన మొత్తాన్నైనా నష్టపరిహారంగా అందించాలని ఆదేశించింది. బాధితులకు తగిన నష్టపరిహారం అందించేందుకు ప్రతిపాదిత నియంత్రణ చట్రం తప్పనిసరిగా నిబంధనలు కల్పించాలని ధర్మాసనం స్పష్టం చేసింది. డిజిటల్ అరెస్ట్ కుంభకోణం అంశంపై సుమోటోగా విచారణ జరిపిన సీజేఐ జస్టిస్? సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది. డిసెంబర్ 31 నాటికి అమల్లోకి రానున్న ఆర్‌బీఐ కేవైసీ సవరణ ఆదేశాలను పరిశీలిస్తామని సుప్రీంకోర్టు తెలిపింది. ప్రతిపాదిత మార్గదర్శకాల పరిధిలోకి వచ్చే ఆర్థిక సంస్థల వివరాలను, బాధితులకు నష్టపరిహారం అందించడానికి పరిశీలిస్తున్న చర్యలను తెలియజేయాలని ధర్మాసనం ఆర్‌బీఐని కోరింది. మోసపోతున్న వినియోగదారుల అసాధారణ లావాదేవీల గురించి సమీపంలోని పోలీస్ స్టేషన్లను అప్రమత్తం చేయడం బ్యాంకుల విధి అని తెలిపింది. ఖాతాదారుని నిర్ణీత లావాదేవీల సరళికి భిన్నంగా ఉండే అసాధారణ లావా దేవీలను తాత్కాలికంగా నిలిపివేయడం, అనుమానాస్పద కార్యకలాపాలపై ఆటోమేటెడ్ రిపోర్టింగ్, లావాదేవీల ప్రామాణికతను నిర్ధరించడానికి భౌతిక ధ్రువీకరణ వంటి తప్పనిసరి నివారణ చర్యల అవసరాన్ని గుర్తు చేసింది. విచారణ సందర్భంగా కేంద్రం, ఇతర అధికారుల తరఫున హాజరైన అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి, గత ఏడాదితో పోలిస్తే నమోదైన డిజిటల్ అరెస్ట్ కేసులు సుమారు 50 శాతం తగ్గాయని కోర్టుకు తెలిపారు. కోర్టు జోక్యం, ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, విభాగాల సమన్వయ చర్యలు, ప్రజా అవగాహన ప్రచారాల వల్లే ఈ తగ్గుదల సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.

'విద్యావంతులు డిజిటల్ మోసాలకు ఎలా బలి అవుతున్నారు'

మరోవైపు విద్యావంతులైన పౌరులు కూడా ఇలాంటి డిజిటల్ మోసాలకు ఎలా బలి అవుతున్నారంటూ సుప్రీం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రజా చైతన్య కార్యక్రమాలు, వార్తా కథనాలు, కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రజలు ఇంకా మోసపోతుండటం పట్ల భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "మేము ఆశ్చర్యపోతున్న విషయం ఏమిటంటే ప్రజలకు ఇంకా ఎందుకు అర్థం కావడం లేదు? బాధితులకు ఏమైంది? ఈ బాధితులు ఇలా ఎలా చిక్కుల్లో పడుతున్నారు? వారికి ఈ ప్రాథమిక విషయం అర్థం కావడం లేదా? మొబైల్‌లో అరెస్టు అవుతామనే భయం ఏమిటి? మీడియాలో దీని గురించి అంతగా ప్రచారం జరుగుతోంది కదా! ఒక ప్రజాస్వామ్య దేశంలో ఉంటూ మొబైల్ ఫోన్ ద్వారానే అరెస్టు చేస్తున్నారని ఎవరైనా ఎలా నమ్మగలరా?" అని అసహనం వ్యక్తం చేశారు. డిజిటల్ అరెస్టులను అరికట్టడానికి చాలా చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ఈ సమస్య నిరంతరాయంగా కొనసాగుతోందని తనకు పదేపదే సమాచారం అందుతోందని ఈ కేసులో అమికస్ క్యూరీగా ఉన్న సీనియర్ న్యాయవాది ఎన్.ఎస్. నాప్పినై కోర్టుకు చెప్పారు. గత వారం ఇలాంటి ఘటనతో ఒక మహిళ రూ. 2.5 కోట్లు కోల్పోయిందని ఆమె కోర్టుకు తెలిపారు. "ఈ ప్రాథమిక విషయం వారికి అర్థం కావడం లేదా? మొబైల్ ద్వారా అరెస్టు అవుతామనే భయం ఏమిటి? మొబైల్‌ను గోడకు కొడితే అరెస్టు ఆగిపోతుంది. ప్రజలలో ఏదో లోపం ఉంది. అందులో ఏముందో దేవుడికే తెలియాలి. మిమ్మల్ని మీరే బాధితులుగా చేసుకుంటున్నారు. చదువుకున్న వారందరూ మోసపోతుండటం మాకు నిరాశ కలిగిస్తోంది. మీరే డిజిటల్ పద్ధతిలో అరెస్టు అయితే తర్వాతి తరానికి ఏమి అందిస్తారు? డిజిటల్ అరెస్ట్?పై ఏమైనా ఉత్తర్వులు ఉన్నాయేమో తెలుసుకోవడానికి ప్రజలు కోర్టు వెబ్‌సైట్‌కు కూడా వెళ్లవచ్చు."